

కోరం లేక మొక్కుబడిగా మండల సమావేశం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మంగళవారం మొక్కుబడిగా జరిపారు. తొలుత సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావల్సి ఉండగా, వేసవి ఎండ వేడిమి ఎక్కువగా ఉండడంతో అతి తక్కువ మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. సమావేశం నిర్వహణకు అవసరమైన కోరం సరిపోక పోవడంతో 4 గంటల 15 నిమిషాల వరకూ సమావేశం ప్రారంభం కాలేదు. అనంతరం సమావేశాన్ని మొక్కుబడిగా నిర్వహించారు. ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పలు సమస్యలపై అధికార పార్టీ ఎంపిటిసి సభ్యులు అధికారులను నిలదీసారు. తొలుత కార్యాలయం బయట నూతనంగా నిర్మించి ఆవిష్కరించిన దేశ నాయకులు మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు.

మత్స్యకారుల జీవనోపాధికి గండి..

- ఏళ్ల తరబడి కుంభాభిషేకం రేవు వద్ద చేపల విక్రయాలు
- తరలించాలని అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు
- ఆందోళనకు సిద్ధ పడుతున్న బాధితులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

తమ జీవనోపాధికి గండి కొట్టే ప్రయత్నాలు చేస్తుందని పాలక పక్షాన్ని మత్స్యకారులు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. తాతల కాలం నుంచి కాకినాడ సముద్ర తీరాన ఉన్న కుంభాభిషేకం రేవు వద్ద మత్స్య సంపద అమ్మకాలు, కొనుగోలుపై కాకినాడ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వేలాది మంది మత్స్యకారులు జీవనోపాధిని పొందుతున్నారు. సీపోర్ట్ అభివృద్ధిలో భాగంగా నూతనంగా 8వ బెర్త్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడినుంచి తమను తరిమికొట్టాలనుకోవడం శోచనీయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సముద్రంలో వేట అనంతరం కుంభాభిషేకం రేవులో భారీ ఎత్తున చేపల అమ్మకాలు జరుగుతాయి. దేశంలోనే అతి పెద్ద, అతి పురాతనమైనదిగా పేరు ప్రఖ్యాతులు సాధించిన ఈ రేవుపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మంది ఉపాధిని పొందుతున్నారు. ఇక్కడి నుంచే దేశంలోని ఇతర రాష్ట్రాలతో బాటు చైనా, జపాన్ తదితర దేశాలకు చేపలు ఎగుమతులు జరుగుతున్నాయి. ప్రధానంగా కాకినాడ నగరానికి చెందిన సుమారు 20 వేల మంది మత్స్యకారులు ఇదే రేవులో అమ్మకాలు, కొనుగోళ్ల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే అధికార పార్టీకి చెందిన విజయసాయిరెడ్డి బంధువుకు కాకినాడ సీపోర్టున్ను కట్టబెట్టడంతో బెర్త్‌ల నిర్మాణ పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో అక్కడి మత్స్యకారులను తరలించేందుకు విశ్వ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎటువంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా జీవనోపాధిని దెబ్బతీసే కుట్రలో భాగంగా ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని మత్స్యకార సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రేవు నుంచి రోజు క్రితం మరోసారి తరలించే యత్నాలు జరపడంతో మత్స్యకారులు ప్రతిఘటించారు. టిడిపి మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అక్కడకు చేరుకుని వారికి మద్దతుగా నిలిచారు. దీంతో వైసిపి, టిడిపి నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు రంగ ప్రవేశంతో ప్రస్తుతానికి వివాదం సద్దు మణిగినా మరోసారి తరలింపు ప్రయత్నాలు జరిగే అవకాశం ఉంది.



రేవు వద్ద చేపల విక్రయాలు

ఎలా బతకాలి



మా తాత ముత్తాతల కాలం నుంచి ఈ చేపల రేవు ఆధారంగానే జీవనోపాధిని పొందుతున్నాం. ఇప్పుడు ఉన్నట్టుండి తరలిస్తామని చెబుతున్నారు. మేమంతా ఎలా బతకాలి. అధికార పార్టీ నాయకులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు.

మూగు నుకాలమ్మ, మత్స్యకార మహిళ, కాకినాడ

రెండు నెలలుగా ఇబ్బంది పెడుతున్నారు



ఈ స్థలం ఖాళీ చేయాలని ఇప్పటికే పాకలు తొలగించారు. రకరకాల బోర్డులు పెడుతున్నారు. విద్యుత్ నిలిపివేశారు. ఇలా రెండు నెలలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. స్థానిక ఎంఎల్ఎ స్పందించడం లేదు.

దూడ సింహాద్రి, కాకినాడ

మత్స్యకారులను వెళ్లగొట్టే ప్రయత్నం



మత్స్యకారుల జీవనోపాధిని అధికార పార్టీ నేతలు దెబ్బతీసే కుట్రలు పన్నుతున్నారు. మత్స్యకారులను ఇక్కడ నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలను అడ్డుకుంటాం. ప్రత్యామ్నాయ మార్గాలను కూడా వైసిపి ఆలోచించడం లేదు. ఈ సమస్యపై భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తాం.

వనమాడి కొండబాబు, కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి. నాగేశ్వరరావు

మేడే విజయవంతం చేయాలి

- సిఐటియు పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

కార్మిక, కర్షక, ప్రజా అనుకూల విధానాలను డిమాండ్ చేస్తూ ప్రతీ గ్రామంలో రైతులు, కార్మికులు కలిసి మేడే జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి అధ్యక్షతన జరిగిన కాకినాడ జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎవి. నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను ప్రశ్నిస్తూ ఢిల్లీ రాంలీలా మైదానంలో లక్షలాది మందితో ధర్నా జయప్రదం చేసిన రైతులు, కార్మికులకు ధన్యవాదాలు తెలియజేశాతరు. మోడీ ఇప్పటికైనా కార్మికులకు, రైతులకు అనుకూల విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రైతు పంటలకు మద్దతుధర చట్టం చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని, నిత్యావసరాల ధరలను అదుపులో ఉంచాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని కల్పించి, రోజుకు 600 వేతనం చెల్లించాలని, పట్టణాల్లో కూడా అమలు చేయాలని, రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు అమలు చేయాలని, ప్రత్యేక హోదా సాధనకై అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు బీజేపీ విధానాలపై పోరాడాలని సూచించారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దుచేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, స్కిం వర్కర్లయిన అంగన్‌వాడీ, ఆశా, యనిమేటర్ల, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకోసం ఉద్యోగ, కార్మికవర్గం, రైతాంగం కలిసి పోరాటాలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. వర్కింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కోశాధికారి మలకా రమణ, ఉపాధ్యక్షులు కె.సత్తిరాజు, ఎరుబండి చంద్రవతి, సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, బాలం శ్రీను, దారపురెడ్డి క్రాంతి, కాకినాడ నగర అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివెల వీరబాబు, మెడిశెట్టి వెంకటరమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు నర్ల ఈశ్వరి, కామేశ్వరి, షేక్ పద్మ, నక్కెళ్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు, సత్యనారాయణ, విపర్తి కొండలరావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ప్రచార భేరి పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - సామర్లకోట

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాతాను విజయవంతం చేయాలని మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రచార భేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కరణం ప్రసాదరావు మాట్లాడుతూ బిజెపి ఎన్నికల ముందు పేద ప్రజల అకౌంట్లో 15 లక్షలు వేస్తామని ప్రజలను మోసం చేశారని, నిత్యవసర ధరలు తగ్గిస్తామని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసి కార్పొరేట్లకు లాభాలు తెచ్చేందుకే బిజెపి అధికారంలోకి వచ్చిందన్న తీరుగా వ్యవహరిస్తోందని అన్నారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్ముతున్న ఒకరు కూడా స్పందించకపోవడం దారుణమని అన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టును కేంద్రం చేపట్టాల్సి ఉండగా దానిని కూడా గాలికి వదిలేసి ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే జాతాను ప్రజలందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు బాలం శ్రీనివాస్, కరణం శ్రీనివాస్ నాయకులు విప్పర్తి కొండలరావు, కరణం సత్యనారాయణ, బాలం హరి, నరవ సురేష్ కుమార్, దారపు రెడ్డి కష్ణ, కోన శివ, సిహెచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కోటనందూరు


తుని పట్టణం 24వ వార్డులో మంగళవారం తుని మునిసిపాలిటీ చైల్డ్ పర్సన్ ఏలూరు సుధారాణి రూ.20 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తుని పట్టణంలో ఉన్న రోడ్లన్నీ రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా సహకారంతో దశలవారీగా నిర్మాణాలు చేపడతా మని అవసరం ఉన్న ప్రతి చోటా డ్రైనేజీలు నిర్మాణాలు చేపడతామని ప్రజ లకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఏలూరు బాలు, వైస్ చైర్మన్ పామర్తి మహేష్ రేలంగి రమణ గౌడ్, కళ్లదిండి సత్య నారాయణ, అని శెట్టి సూర్యచక్ర రెడ్డి, 24వ వార్డు కౌన్సిలర్ పులి సత్తిబాబు, బోడపాటి శ్రీను. మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు

20న పెన్షనర్ల సమస్యలపై భిక్షాటన

ప్రజాశక్తి - కాకినాడ

ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న కాకినాడ నాగమల్లితోట సెంటర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం సెంటర్ నుండి ఎంపి వంగా గీత ఇంటి వరకు జరిపే బిక్షాటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కే రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు తెలియజేశారు. దేశవ్యాప్తంగా 180 రకాల పరిశ్రమలలో సంస్థలలో రిటైర్ అయిన 77 లక్షల మంది పెన్షనర్ల సమస్యలపై ఈ నెల 20వ తేదీన రాష్ట్రంలో అందరు పార్లమెంటు సభ్యులకు విజ్ఞాపన పత్రం అందజేసి ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలపై పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి సమస్యలు పరిష్కాంానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేయాలన్నారు. అనంతరం కార్యాల యాల వద్ద కాళీ పళ్లాలు మోగించి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలిపి భిక్షాటన కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ఎ. శాస్త్రి, కె. సత్తిరాజు పిలుపు నిచ్చారు. ఈ పోరాటానికి పార్లమెంటు సభ్యుల మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఇపిఎఫ్ పెన్షనర్లు అందరికీ ఉచితవైద్య సదుపాయం కల్పిం చాలని. కనీస పెన్షన్ 9వేలు డిఎతో కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అందరూ ఇపిఎఫ్ పెన్షనర్లు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'



ఇక్కడ మన భాష వాడితే..
మనకు జరిమానాలు..!!



సరిహద్దు రాళ్లనే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

యుపిహెచ్‌సి వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - కాకినాడ

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (యుపిహెచ్‌సిలు) పరిధిలో ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య పథకాలు పటిష్టంగా అమలు చేసేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఆర్.రమేష్‌తో కలిపి 23యుపిహెచ్‌షిల వైద్యాధికారులతో సమావేశం నిర్వహిచారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అందుకున్న వారి నుంచి ఎఎన్‌ఎంల సమగ్రమ సమాచారం సేకరించడం, పాఠశాలల్లో కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు, గర్భిణులకు రక్త హీనత పరీక్షలు, ఎన్‌సిడీ ఆరోగ్య ఐడీలు, హైరిస్క్ గర్భిణీల ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ, టీకాల కార్యక్రమం తదితరాలపై సమీక్షించారు. ఆరోగ్య పథకాలు విజయవంతంగా అమలుచేసేందుకు జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. యుపిహెచ్‌సిల పరిధిలో వైఎస్సార్ కంటి వెలుగు, రెగ్యులర్ ఓపీ సేవలతో పాటు ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. పి.రాధాకష్ణ, డీఐవో డా. ఐ.ప్రభాకర్, యూపీహెచ్‌సీల వైద్యాధికారులు హాజరయ్యారు.

అభివృద్ధి పనుల పురోగతిపై దృష్టి

సరిహద్దురాళ్ల రీ సర్వే పూర్తి చేయాలి

జిల్లాలో సమగ్ర రీ సర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టిన సరిహద్దు రాళ్ళ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ యఔతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ రెవెన్యూ, సర్వే ఇతర శాఖల అధికారులతో కలిసి కాకినాడ అర్బన్ మండలం, మేడలైన్ గ్రామం వద్ద సరిహద్దు రాళ్లు పాతే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకానికి సంబంధించి జిల్లాలో తొలి దశలో 121 గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. రీ సర్వేలో భాగంగా భూమి సరిహద్దు గుర్తింపు పనులు పూర్తైన నేపథ్యంలో ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్పీఎం) ద్వారా రైతువారి, ప్రభుత్వ పోరంబోకు భూములలో సరిహద్దు రాళ్లు వేసే ప్రక్రియను చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. సరిహద్దు రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సరిహద్దు రాళ్ల ప్రక్రియను సవ్యంగా నిర్వహించాలని ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆమె వెంట కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ, ఎడి సర్వే బి.లక్ష్మీనారాయణ, అర్బన్ తహశీల్దార్ సీతా పతిరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాడు నేడు రెండో దశ పనులను జూన్ 12 నాటికి పూర్తి చేయాలి

మన బడి నాడు నేడు కింద చేపట్టిన రెండో దశ పనులను జూన్ 12 నాటికి పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ, మరమ్మతు పనుల పురోగతిపై విద్యా, సమగ్ర శిక్ష, ఆర్‌డబ్ల్యూఎస్, ఎపిఎం ఎస్‌ఐడిసి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో నాడు నేడు రెండో దశ కింద సుమారు 882 అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లోను, 14 జూనియర్ కళాశాలలోను నిర్మాణ పనులు చేపట్టామ న్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్, బాలికల మరుగుదొడ్లు, తాగు నీరు, విద్యుదీకరణ ఇలా పది అంశాల్లో పనులు ప్రారంభించే విధంగా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ పనులన్నీ రానున్న జూన్ 12 నాటికి పూర్తి చేసే విధంగా కృషి చేయాలని కలెక్టరు అధికారులకు సూచించారు. సమావేశంలో డిఇఒ కెఎన్‌విఎస్ అన్నపూర్ణ, సమగ్ర శిక్ష ఇఇ నటరాజన్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, ఎపిఎంఎస్‌ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు

కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవిఎం, వివిప్యాట్ గోదామును మంగళవారం ఉదయం కలెక్టర్ కతికా శుక్లా రెవెన్యూ, ఎన్నికల, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి తనీఖీ చేశారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతం కలెక్టరు కృతిక మాట్లాడుతూ ఈవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవిఎం, వివి ప్యాట్ గోదామును నిశితంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు వివరించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి ఎన్. సురేంద్ర ఆనంద్, కాకినాడ పట్టణం తహశీల్దార్ సీతాపతిరావు, కాకినాడ పట్టణ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సీహెచ్.లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



జిల్లా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ మహేష్‌కుమార్

వేగంగా టిడ్కో రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ఆదేశించారు. మంగళవారం ఆయన అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుతో కలిసి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొదటి విడత 1152 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ముందుగా వీరందరికీ రిజిస్ట్రేషన్లు పూర్తిచేసి, ఆ తర్వాత బ్యాంకు మార్టిగేజ్ ప్రక్రియ కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు. కాకినాడ, సర్పవరం రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతాయన్నారు. రోజుకి 120 రిజిస్ట్రేషన్ లు అయ్యేలా ఏర్పాట్లు చేసామన్నారు. నెలాఖరు లోపుగా ఈ మొత్తం ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమంగా ఉన్న టిడ్కో ఇళ్ల విషయంలో సంబంధిత అన్ని విభాగాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో టిపిఆర్‌ఓ మానే కృష్ణమోహన్, సిటీ మిషన్ మేనేజర్ వెంకటరాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై కమిషనర్ ఆకస్మిక తనిఖీ

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ మహేష్‌కుమార్ రావిరాల మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటలకు అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, ఎంహెచ్‌ఓ డాక్టర్ పథ్వి చరణ్‌లతో కలిసి పారిశుధ్యం నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఐదవ సర్కిల్ మస్తరు కేంద్రాన్ని తనిఖీ చేసి పారిశుధ్యకార్మికుల మస్తర్ సమయానికి, విధులకు హాజరయ్యే సమయానికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి జాప్యం లేకుండా సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని ఎంహెచ్‌ఓను ఆదేశించారు. 17వ డివిజన్లో తడి- పొడి చెత్త, చెత్తను విభజన, జగన్నాథపురం చిన్న మార్కెట్‌ను పరిశీలించారు. బొందగుంటలో వెహికల్ యార్డ్ ను, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌ను సందర్శించారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అక్కడి పరిస్థితిని వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన పారిశుధ్య విభాగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని, సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కమిషనర్ సూచంచారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు తదితర పారిశుధ్య సిబ్బంది పాల్గొనారు.

బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి

కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొర్లమండ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి - సామర్లకోట

బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని, కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రెండవసారి భారీ మెజారిటీతో గెలుపొందిన ప్రముఖ న్యాయవాది కొర్లమండ వీరభద్రరావు అన్నారు. వీరభద్రరావు, శ్రీవాణి దంపతులను సామర్లకోట శ్రీ భీమేశ్వర జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ పూర్వ జర్నలిస్ట్ అయిన ప్రస్తుత ప్రముఖ న్యాయవాది వీరభద్ర రావు సమాజ సేవలో అనేక విధాలుగా ప్రజలకు తోడ్పాటునిస్తూ కొనసాగిస్తున్న సేవానిరతని కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయవాది బార్ సోసియేషన్ ఉపాధ్యక్షులు కొర్లమండ వీరభద్రరావు, శ్రీవాణి దంపతులను పూలమాలలతో ఘనంగా సన్మానించి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహీత కొర్లమండ వీరభద్ర రావు మాట్లాడుతూ భారీ మెజారిటీతో తనను గెలిపించిన బార్ అసోసియేషన్ సభ్యులందరి విశ్వాసాన్ని నిలబెడతానన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఉప్పలపాటి చంద్రయ్య దాసు, తమ్మాడి వీరభద్ర వర్మ, పచ్చాకుల లోవరాజు, అడపా వెంకటరావు, ఆర్ వి రమణ మూర్తి, ఏ రంగనాథ స్వామి తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వీరభద్రరావుకు పెద్దాపురం ఎంఎల్ఏ నిమ్మకాయల చిన రాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీ నారాయణ, పలువురు లైన్స్ క్లబ్ నాయకులు, కళాకారులు అభినందనలు తెలిపారు.



కొర్లమండ దంపతులను సన్మానిస్తున్న న్యాయవాదులు

తాగునీటి శుభ్రతపై స్పెషల్‌డ్రైవ్

ప్రజాశక్తి- కరప

జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశాలతో కరప మండలంలో త్రాగునీటి పథకాల క్లీనింగ్ ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారి ఆర్ విక్టర్ పరిశీలించారు. మంగళవారం అన్ని గ్రామ పంచాయతీల మంచినీటి ప్రాజెక్టు పథకాలను శుభ్రం చేసే స్పెషల్ డ్రైవ్‌ను పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పిడబ్ల్యుయస్, సిపిడబ్ల్యుయస్, మంచినీటి పథకాలను శుభ్రం చేసే ప్రక్రియను డిపిఓ విక్టర్ పరిశీలించి పనులు తొందరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. శుభ్రం చేసిన వాటర్ ట్యాంక్ ఫోటోలను అప్లోడ్ చేయాలని కరప మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నడకుదురు, కరప, కొంగోడు, అరట్లకట్ట, వేలంగి, గొర్రెపూడి, పెనుగుదురు, తదితర గ్రామాలలో ప్రక్రియను పూర్తీ చేసి గ్రామపంచాయతీ పరిధిలో నోటీసు బోర్డులపై ఉంచినట్టు పంచాయతీ విస్తరణ శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం గ్రామాలలోని చెత్తతో సంపద కేంద్రాలను పరిశీలించారు.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - కాజులూరు

తాగునీటి సరఫరాలో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని ఎంపిడిఒ సిహెచ్ ఇందిరాదేవి సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా మంచినీటి ట్యాంకులు మంచినీటి పథకాలపై మంగళవారం కోలంక పెదలంక కుయ్యేరు దుగ్గుదుర్రు కాజులూరు గ్రామాలలో ఆమె స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.వేసవి తీవ్ర దృష్ట్యా మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండ 15 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మౌనిక నాగరాజు, చిరవూరి పార్వతి, పిల్లి కృష్ణమూర్తి, ఎంపిటిసి పంపన పద్మావతి శ్రీనివాస్, కార్యదర్శులు శ్రీనివాస్, ప్రతాప్‌కుమార్, రాణి, శేఖర్‌రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దవులూరి సుబ్బారావుకు ఎంఎల్ఏ చినరాజప్ప పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పాముకాటుకు గురై పనసపాడు మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ రాష్ట్ర కార్మిక నాయకుడు, మున్సిపల్ కోప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావును మంగళవారం పెద్దాపురం ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప పరామర్శించారు. ఆసుపత్రికి చేరుకున్న చినరాజప్ప సుబ్బారావును ఆరోగ్యం పరిస్థితిపై ఆరా తీసి, ఆయన తనయుడు ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబుకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, నియోజకవర్గ వైసిపి నాయకులు సుబ్బారావును పరామర్శించారు.

సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- పెద్దాపురం

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బంది పరిష్కరించాలని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు అన్నారు. పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు విజ్ఞాపనలు అందజేస్తే వెంటనే ఆ సమస్యలు పరిష్కరించాలన్నారు.ప్రజలుగ్రామ సమస్యలు,వ్యక్తిగత సమస్యలు ఉంటే ఈ సభలో తెలియజేయాలని ఈ సమస్యలను నమోదు చేసి సమస్యలు పరిష్కారం చేస్తారన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కళావతి,బిక్కిన సాయిరాం,అల్లాడి గంగాధర్,గొల్లపల్లి అబ్బాయి,బళ్ల ప్రసాద్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వృద్ధుని ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం మాధవపట్నం రైల్వే గేటు వద్ద మంగళవారం గురువారం జగ్గంపేటకు చెందిన మేడిశెట్టి ప్రకాశరావు (65) అనే వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినట్టు రైల్వే పోలీసులు తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో జీవించడం కష్టతరమని భావించి, కుటుంబీకుల కష్టాలను చూడలేక ప్రకాశ రావు రైల్వే గేటు వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును కాకినాడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.
ఫోటోరైటప్:

ఉరేసుకుని వ్యక్తి బలవన్మరణం

ప్రజాశక్తి -యానాం

యానాం పట్టణపరిధిలో ఓ వ్యక్తి సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్సై శేరు నూకరాజు తెలిపారు. పట్టణపరిధిలోని సిద్ధార్థనగర్ లో నివాసం ఉంటున్న పేరాబత్తుల రాము (38) అనే వ్యక్తి స్థానిక మట్టాగార్డెన్స్ బ్లడ్ బ్యాంక్ రోడ్డులో మెడకు తాడు బిగించుకుని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడ న్నారు. మంగళవారం స్థానికులు సమాచారం అందించడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం స్థానిక జిజిహెచకు తరలించారన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సివుందని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

400 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు బాప్టిస్ట్ చర్చిలో క్రీమ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ దొమ్మేటి వసంతరావు, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పిఠాపురం సిఎంసి కంటి ఆసుపత్రి వైద్యులు 400 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్లుఅందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి పిఠాపురం ఆసుపత్రిలో చికిత్సకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు సామ్యూల్ సాగర్ తెలిపారు.

జగనన్న కంటి వెలుగు పరీక్షలు

ప్రజాశక్తి - కరప

కరప చిరంజీవి కల్యాణ మండపంలో మంగళవారం గ్రామసర్పంచ్ సాదె ఆశాజ్యోతి లోహిదాస్ జగనన్న కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. 60ఏళ్ళు నిండిన వృద్ధులకు కరప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సురేఖ నాగలక్ష్మి 45 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. వీరిలో 36 మందికి కళ్లజోళ్లుఅవసర మని గుర్తించారు. వారందరికీ కళ్లజోళ్ళు ఆశావర్కరు ఇంటికి తెచ్చి ఇస్తారని డాక్టర్ తెలిపారు. సిహెచ్ఒ కుమారి, పిహెచ్ఎన్ బాలామణి, హెచ్ వి,సత్యనారా యమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రెహానాబేగమ్, ఆశావర్కర్లు రెడ్డి వెంకటలక్ష్మి, వై.వి. అనంతలక్ష్మి, ఆచంట వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



అల్లిపూడి దళితవాడలో షెటిల్ కోర్టుకు వేయించిన గ్రావెల్

దళితవాడల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కోటనందూరు

దళిత వాడల్లో క్రీడమైన క్రీడా మైదానాల అభివద్ధికి ప్రభుత్వం కషి చేస్తుందని మండల కో ఆప్షన్ సభ్యులు జగటాల కోట సత్తిబాబు అన్నారు. మంగళవారం నాడు అల్లిపూడి గ్రామంలో దళిత వాడలో ఉన్న షటిల్ క్రీడ మైదానం అధ్వానంగా ఉండడం చూసి తన సొంత నిధులతో క్రీడామైదానం అభివృద్ధికి గ్రావిల్ వేయించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లా డుతూ కోట నందూరు మండల పరిధిలో దళితవాడలో 15 ఉన్నాయని, ఆయా గ్రామాల్లో వాలీబాల్, షటిల్ కబడి క్రీడలను ఎక్కువగా ఆడతారని అన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న క్రీడా మైదానాలకు అభివృద్ధి పరచడానికి ఎంపిపి ఎల్ శ్రీనివాస్, రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి తీసుకువెళ్లి క్రీడ మైదానాల అభివృద్ధికి నిధులు కేటాయించే విధంగా చర్యలు పడతామని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. దళిత వాడలో ఉన్న షటిల్ కోర్టుకు మండల కో ఆప్షన్స్ సభ్యులు కోట సత్తిబాబు తన సొంత నిధులతో గ్రావిల్ వేయించడంపై క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు.



శివరామ నాయకర్‌కు నివాళులర్పిస్తున్న కార్తీక్ నాయకర్, ఉపాధ్యాయులు

ఆదర్శనీయుడు శివరామ నాయకర్

ప్రజాశక్తి - కాకినాడ

ఆదర్శనీయుడు కీ.శే. మల్లాడి శివరామ నాయకర్ అని పలువురు వక్తలు అన్నారు. శివరామనాయకర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఎమ్.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సభ నిర్వహించారు. శివరామ నాయకర్ చిత్రపటానికి ఆయన కుమారుడు ఎమ్.ఎస్.ఎన్ చారిటీస్ చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్ పూలమాల వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో హెచ్ఎం ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం, పొన్నమండ విజయ కుమార్, హెూతా చంద్రమౌళి, ఉపాధ్యాయులు ఎమ్.వి.ఎస్ రామకష్ణ, బి.సంపత్ కుమార్, కేసరి శ్రీనివాస రావు, జి.శ్రీనివాస్, సి.హెచ్ శ్రీహరి రావు నాయుడు, పి.ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



చైర్మన్ గోపాలకష్ణకి విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్న స్థానికులు

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో పుదుచ్చేరి కన్జ్యూమర్ గ్రీవెన్స్ సెస్ రీడ్రెస్సల్ ఫోరమ్ ధ్వర్యంలో పరిష్కారవేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరమ్ చైర్మెన్ గోపాలకృష్ణ, ఎఇ లంక కృష్ణారావు, మెంబరు జితేందర్, అడ్వకేట్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు లోఓల్టేజి సమస్యలు, నూతన మీటర్లు ఏర్పాటు, పలు మీటర్ల మరమ్మతులు తదితర సమస్యలపై పిర్యాదులను అందజేశారు. ఆంధ్రాలో ఆక్వా చెరువులకు సబ్సిడీపై ఇస్తున్న విద్యుతఖ్ రాయితీ విధానాన్ని యానాంలో సైతం అమలు చేయాలని పలువురు ఆక్వా రైతులు కోరారు. సుమారు 20 వరకు పిర్యాదులు రాగా 4 కేసులను నమోదుచేశారు. ఫిర్యాదులపై 15 రోజుల్లో చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.



దాహార్తిని తీర్చుకుంటున్న మహిళలు

చలి వేంద్రాల ఏర్పాటు

వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు ఓల్డ్ ఏజ్ హెూం వ్యవస్థాపకులు మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మంగళవారం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, కురసం పేట,జిప్మర్ సెంటర్లలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటుచేసి వాహన దారులకు, పాదాచారులకు,స్కూల్ పిల్లలకు మజ్జిగ పంపిణీ చేశారు.

వైల్డ్‌గా మీ కోసం వస్తూనే ఉంటా

- హీరో అక్కినేని అఖిల్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

అభిమానులు తన మీద పెట్టిన బరువును మోస్తూనే ఎప్పటికప్పుడు వారి ముందుకు వైల్డ్‌గా వస్తూనే ఉంటానని హీరో అక్కినేని అఖిల్ అన్నారు. కాకినాడలో ఏజెంట్ మూవీ ట్రైలర్ లాంచ్ వేడుకను శ్రేయస్ మీడియా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు, నిర్మాత సుంకర అనిల్, హీరో అక్కినేని అఖిల్, హీరోయిన్ సాక్షి విద్య పాల్గొన్నారు. నిర్మాత సుంకర అనిల్ మాట్లాడుతూ అఖిల్‌తో సినిమా పెద్దగానే చేయాలనుకున్నానని, బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా పని చేసినట్టు చెప్పారు. ఏప్రిల్ 28న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందన హీరో అఖిల్ ప్రకటించారు.



ట్రైలర్ లాంఛింగ్‌లో పాల్గొన్న అక్కినేని అఖిల్, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

కెజిబివి పాఠశాల్లో ఆర్‌జెడి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - శంఖవరం (అన్నవరం)

శంఖవరంలో ఉన్న కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా విద్యార్థుల్లో ఈ వేసవి సెలవుల్లో తమ ఇళ్ల వద్ద ఏ విధంగా ఉండాలి భద్రత నియమాలు ఏ విధంగా పాటించాలన్న విషయాలపై వివరించారు. క్రమశిక్షణతో ఉండి పెద్దలకష్టం అర్థం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తుని తీర్చి దిద్దుకోవాలని వివరించారు. అనంతరం విద్యార్థులకు అందించే ట్యాబ్‌లు ఏ విధంగా పనిచేస్తున్నాయని తెలుసుకున్నారు 2023 అకడమిక్ సంవత్సరంలో ఆరో తరగతి, ఇంటర్‌లో ప్రవేశ విద్యార్థులు గురించి ఆరా తీశారు. తొలుత విద్యార్థులతో కలిసి పాఠశాలలో వండిన భోజనాలు రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు కార్యక్ర మంలో జిసిడిఒ ఉమామహేశ్వరి, ఎంఇఒ వెంకట రమణ, ఎపిమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కెజిబివి ప్రిన్సిపాల్ బి.బాలమణి, సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ కార్డులు పోయాయని కూలీల మొర

ప్రజాశక్తి - తాళ్లరేవు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల జాబ్ కార్డులు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ తప్పిదం వల్ల జాబ్ కార్డులు కోల్పోయామని కూలీలు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా జార్జిపేటలో సర్పంచ్ పేర్ని ఆదినారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలువురు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ సి.హెచ్.రాజేశ్వరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉపాధి పని లేక కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు కూలీలు వాపోయారు.

దీనిపై ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ అన్నపూర్ణ వివరణ కోరగా 2022 డిసెంబర్‌లో ఉపాధి కూలీల అన్ని జాబ్ కార్డులను ఆధార్ అనుసంధానం చేసే సమయంలో ఉపాధి పనికి వచ్చే కూలీలు, రాని కూలీల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారను. ఆ సమయంలో కొందరు పనికి వచ్చే ఉపాధి కూలీల పేర్లు పొరపాటుగా ఆన్‌లైన్‌లో తొలగించబడ్డాయన్నారు. దీనికి సంబంధించి జార్జిపేటలో 16, ఇంజరంలో 20, కోరంగిలో 18 ఇతర ప్రాంతాల్లోనూ కలిపి మండల వ్యాప్తంగా సుమారు 80 జాబ్ కార్డులు ఈ విధంగా తొలగించబడ్డాయని ఆమె తెలిపారు. అయితే జాబ్ కార్డులు కోల్పోయిన కూలీల వివరాలను మళ్లీ తిరిగి ఆన్‌లైన్ పొందుపరిచామని, త్వరలోనే కూలీలకు జాబ్ కార్డులు అందిస్తామని అన్నపూర్ణ వివరించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ పొరపాటున సాఫ్ట్‌వేర్ లో తొలగించబడిన కూలీలకు వెంటనే జాబ్ కార్డులు ఇచ్చి వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు.



జార్జి పేట గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు

ఆకట్టుకున్న అంబేద్కర్ కళా రూపాలు

ప్రజాశక్తి - సామర్లకోట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సామర్లకోట పూర్ణ కళ్యాణ మండపంలో హైదరాబాద్‌కు చెందిన అభ్యు దయ ఆర్ట్స్ క్రియేషన్స్ కళాకారులు అంబేద్కర్ జీవిత చరిత్ర ను కళ్ళకు కట్టినట్లు చూపించే సంఘం శరణం గచ్ఛామి" అనే కథా రూపకం ప్రదర్శిస్తున్నారు. సామర్లకోట ట్రాన్స్కో ఎఇ పి.రమేష్ కుమార్, కౌన్సిలర్ నేతల హరి బాబుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన కార్యక్ర మంలో పట్టణ పరిధిలోని ప్రజా నాట్యమండలి, సిపిఐ నాయకులు, అధిక సంఖ్యలో అంబేద్కర్ సంఘ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, రాజ్యాంగ రచన విషయాలను రెండున్న గంటల పాటు కళ్ళకు కట్టినట్లు కళాకారులు ప్రదర్శించారు.



'సంఘం శరణం గచ్ఛామి' కథా రూపంలో ఓ సన్నివేశం

అగ్ని ప్రమాదాల నివారణపై డెమో

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఒ ఎం శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుమల ఏజెన్సీ పెట్రోల్ బంకు వద్ద, ఎడిబి రోడ్డు లోని పరిశ్రమల వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై డెమోతో కార్మికులకు, ప్రజలకు అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్ఎఫ్‌లు పి ఆర్ ఆర్ ప్రసాద్, జి దుర్గాప్రసాద్, డిఒపి ఎస్.అప్పన్న, ఎఫ్ఎం లు ఎండి యాకూబ్, జి చిరంజీవి, ఎం రాజు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయభూపాలపట్నంలో ఆ గ్రామానికి చెందిన ఆర్.బి పట్నం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేశారు కార్యక్రమంలో యూత్ సభ్యులు సిద్ధు,నీతి పూడి సురేష్,వడ్లపాటి నవీన్,శివ పాల్గొన్నారు.

పాశర్లపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు యువివి.సత్య నారాయణ మంగళవారం ప్రారంభి ంచారు. ఆయన మాట్లాడుతు దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలు ద్వారా విక్రయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఇఒ వైఎ.సుబ్బారావు, అగ్రికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్లు ఉదయ్, వై.వికాస్, కె.నరేష్, బి.సుబ్రహ్మణ్యం, రైతులు, బొరుసు వెంకటేశ్వరరావు ,వాసంశెట్టి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షులు

రాగి జావతో విద్యార్థుల ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - ఆలమూరు

రాగిజావతో విద్యార్థుల ఆరోగ్యానికి మేలు కలుగుతు ందని ఎంఇఒ మురళీ సత్యనారాయణ అన్నారు. మండల విద్యా వనరుల శాఖ కార్యాలయంలో పాఠశాలల హెచ్ఎం లకు మంగళ వారం రాగిపిండి, బెల్లం పొడిని ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం క్రమం తప్పకుండా ఈ జావాను తయారుచేసి తగిన మోతాదులో ఇవ్వాలన్నారు. వారికి అందజేసిన విధానాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు ప్రకారం ప్రతి పాఠశాలకు తగినంత రాగి పిండిని, బెల్లం పొడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావను అందించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ మంగళవారం గ్లాసులు పంపిణీ చేశారు. మండపేట మండలంలో 68 ప్రభుత్వ పాఠశాలలకుగాను 7712 మంది విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేసినట్లు ఎంఇఒ నాయుడు రామచంద్ర తెలిపారు.



ఆలమూరులో రాగిపిండి అందజేస్తున్న ఎంఇఒ

టిడిపి హయాంలోనే దళితుల అభివృద్ధి

ప్రజాశక్తి-అమలాపురం

దళితుల అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దళితులపై ఎలాంటి వాఖ్యలు చేయలేదని, అలా చేసినట్టు 24 గంటల్లో నిరూపించాలని లేని పక్షంలో రాజీనామాలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్‌లకు హరీష్ సవాల్ విసిరారు. వారి వైఖరిని నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, ముక్తేశ్వరం సెంటర్‌లో హరీష్ బాలయోగి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులకు తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నామన రాంబాబు, మోకా ఆనంద సాగర్, చిట్టూరి శ్రీను, నేదునూరి వీర్రాజు, కుడుపూడి బుజ్జి, మందపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఈదరపల్లి గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అమలాపురం అసెంబ్లీ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఈదరపల్లిలో ఆయన అధ్యక్షతన జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారున. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లా పలుచోట్ల గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

ఆత్రేయపురం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మర్లపాలెం గ్రామంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సత్య నారాయణరెడ్డిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల సాయం అందజేశారు. **మండపేట** ఏడిదలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరించారు. **అమలాపురంరూరల్** తాండవపల్లి సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు ఆధ్వర్యంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ గ్రామంలోని ప్రజలకు అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.

వారం రోజుల్లో అంబేద్కర్ విగ్రహాలను తిరిగి ప్రతిష్టించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో పలుచోట్ల తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వారంరోజుల్లో పున:ప్రతిష్ట చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అంబేద్కర్ విగ్రహాలపై దౌర్జన్యానికి నిరసిస్తూ కామన గురువు మెండు వారి పేటలో మంగళవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ నిర్వహించారు. దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబి.లోక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ కామన గురువు పంచాయతీ సిద్ధార్థ నగర్ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని దౌర్జన్యంగా తొలగించిన పోలీస్ రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, వారం రోజుల్లో తొలగించిన చోటే అంబేద్కర్ విగ్రహాన్ని, అదే రోజు తొలగించిన ఐదు అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వమే పునప్రతిష్ట చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి, గెడ్డం సంపద రావు, దళిత ప్రజా సంఘాల నాయకులు జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, మెండు రమేష్ బాబు, సర్పంచ్ నక్క అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, సూర్యారావుపేట

టెండరు నోటీసు

రి.క. నెం. /2023 — తేదీ.18-04-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని సూర్యారావుపేట గ్రామపంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 24-04-2023 సంవత్సరము తేదీన ఉదయము 12.00 గంటల వరకు సూర్యారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డ్ టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామపంచాయితీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.సం.	అయిటము వివరములు	టెండరు ధరావత్తు
1	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PH సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మొదలగు ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుట	రూ. 100/-
2	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PWS సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-
3	2023-24 సామాగ్రి సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-
4	2023-24 సంవత్సరమునకు గాను ఇద్దరు స్వీపర్లు, 1 ట్యాంక్ వాచరు కొరకు	రూ.100/-(ఒక్కొక్కరికి)

గమనిక: గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

శ్రీమతి చింతపల్లి వెంకటలక్ష్మి
సర్పంచ్, గ్రామపంచాయితీ, సూర్యారావుపేట

సం/- **సిహెచ్.వీరవెంకటరెడ్డి,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, సూర్యారావుపేట, ఆలమూరు మండలం

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S.No. 60/2022

Between:
State Bank Of India, R.A.S.M.E. C.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.C. Wing., ***...Plaintiff***

AND

Koppireddy Bharathi Rajya Lakshmi, W/o. Venkata Kumar, Hindu, Aged 53 Years, Business, D.No. 2-46-26/21, Sri Vidya Colony, Street No.2, Godavarigunta, Kakinada, E.G.Dist., Pin 533003. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.25-04-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, 18-4-2023. **ఎం.గోపాలకృష్ణ** అడ్వకేట్, విద్యా నగర్, రాజమండ్రి. సెల్: 92466 32656

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
Creditor I.P.No. 41/2021

పిటీషనరు:
మండ శ్రీరామచంద్రమూర్తి

రెస్పాండెంట్లు:
వాయుగుళ్ళ విరుపాక్ష వీరాంజనేయులు వగైరాలు

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటు వాయుగుళ్ళ విరుపాక్ష వీరాంజనేయులు, తండ్రి: వెంకట రామయ్య, R/o. డో.నెం. 115-14-291, కోలమూరు, రాజమహేంద్రవరం రూరల్ అనే వారికి నోటీసులు కోర్టు ద్వారాన్నూ రిజిష్టరు పోస్టు ద్వారాను అమలు జరగనందున Substitute సర్వీసు ద్వారా అమలు జరుపుటకుగాను **ది.08-05-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున 1వ రెస్పాండెంటు సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల 1వ రెస్పాండెంటు పరోక్షమందు పై పిటీషను తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వి.సత్యనారాయణ నెక్కంటి
అడ్వకేట్, తాడేపల్లిగూడెం. సెల్: 93463 12349

In The Court Of The Hon'ble Principal Junior Civil Judge at Ramachandrapuram
O.S.No. 140/2021

Between:
Kommireddy Visweswararao ***...Plaintiff***

AND

Achanta Durgaprasad ***...Defendant***

TO: Defendant:
Achanta Durgaprasad, S/o. Venkateswararao, Aged 27 years, Business, D.No. 2-58, Venugopala Swamy Temple Street, Vendra Village Pedapudi Mandal.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.11-05-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క అక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

NAKKINA MALLIKARJUNARAO
CHEKKA NAVYA, Advocates,
Kakinada. Cell: 98489 13888

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామం, డో.నెం. 5-52, కాపురస్తులు చెలంకూరి సత్య సాయి మనోజ్, (తండ్రి) వెంకటేశ్వరరావు అను నాకు నెం. **S8818908 గల పాస్‌పోర్టు ఉన్నది.** సదరు పాస్‌పోర్టు నేను ది.20-01-2023వ తేదీన ప్రత్తిపాడు గ్రామంలో జిరాక్సు తీయించుకోవడానికి వెళ్లిన సమయంలో మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినది. చుట్టు ప్రక్కల వాకబు చేసి ఎంత వెదికిననూ కనిపించలేదు. కావున సదరు పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు సమాచారం ఇచ్చి తగు బహుమానం పొందగలరు.

చిలంకూరి సత్య సాయి మనోజ్
తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం. 5-95, ప్రత్తిపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా. సెల్: 95736 27725

బ్యాంకు పాస్‌బుక్ మరియు చెక్ బుక్‌లు పోయినవి

మా క్లయింటు **ఆదిమల్ల వీరబాబు,** S/o. ఆదిమల్ల నారాయణరావు, వయస్సు 42 సం॥లు, డోర్ నెం. 8-27, మెయిన్‌రోడ్, రఘుదేవపురం, సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా కాపురస్తుడు తేది. 17-04-2023 న ఉదయం 5 గంటలకు గోకవరం సంతకు వ్యాపారం నిమిత్తం వచ్చి టాటా ఇంద్ర వేన్లో బ్యాగ్ పెట్టి బేరం కొరకు దిగి తిరిగి వచ్చి చూసేసరికి బ్యాగ్ కనిపించలేదు. అందులో రూ. 18,000/-లు నగదు, బ్యాంక్ ఎకౌంట్ పుస్తకాలు, వాటికి సంబంధించిన చెక్ పుస్తకాలు ఉన్నాయి. అందులో ఒక బ్యాంకు ఎకౌంట్ పాస్ బుక్ మరియు చెక్ బుక్ SBI ది, దాని ఎకౌంట్ నెంబర్ **A/C 32824560469, IFSC Code: SBIN0015366,** ముగ్గళ్ళ, మరియు చెక్ బుక్ PREFIX నెంబర్ 1515800011. రెండోవది ఆంధ్రా బ్యాంకు మరియు యూనియన్ బ్యాంకు పాస్ బుక్ మరియు చెక్ బుక్ **A/C 093710100098543, IFSC Code: UBIN0809373,** రఘుదేవపురం. పోయిన బ్యాగ్ అందు గల నగదు, SBI మరియు ఆంధ్రాబ్యాంకు/ యూనియన్ బ్యాంకు ఎకౌంటు పాస్ బుక్‌లు మరియు చెక్ బుక్‌లు దొరికినచో పైన తెలిపిన నా క్లయింటు అడ్రస్‌కి లేదా నా అడ్రస్‌కి గాని అందజేయగలరు అని కోరుచున్నాను. అందజేసిన వారికి తగిన బహుమానం ఇవ్వబడును.

Address: **RAMAKRISHNA.S**
Advocate, Raghudevapuram
Seethanagaram Mandalam
E.G.Dt., 533287, Cell: 9666636907

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం. 8/2021

బిట్వీన్:
మోటూరి సూర్యచంద్రప్రకాశరావు, తండ్రి: వీరరాఘవులు, 42 సం॥లు, యానాం, భట్టుపాలెం, ఉప్పలగుప్తం మండలం. **...పిటీషనరు**

అండ్

1) సలాది వీరవెంకట సప్తసాగర్, తండ్రి: లక్ష్మణరావు, వ్యాపారం, 43 సం॥లు, డో.నెం. 1-85, కశిరెడ్డివారి వీధి, పల్లంకుర్రు, కాట్రేనికోన మండలం.
2) సలాది అమ్మన్న నాయుడు, తండ్రి: లక్ష్మణరావు, 39 సం॥లు, డో.నెం. 1-186/2, కశిరెడ్డివారి వీధి, పల్లంకుర్రు, కాట్రేనికోన మండలం.
3) సలాది లక్ష్మణరావు, తండ్రి: అమ్మన్ననాయుడు, 70 సం॥లు, డో.నెం. 1-85, కశిరెడ్డివారి వీధి, పల్లంకుర్రు, కాట్రేనికోన మండలం. **...రెస్పాండెంట్లు**

ఈ నెంబరు ఐ.పి.లో 1, 2, 3 రెస్పాండెంట్లును ఇన్‌సాల్వెన్సీగా ప్రకటించి 4వ రెస్పాండెంటుకు 1, 2, 3 రెస్పాండెంట్లు ది.10-02-2021 సం॥రం తేదీన వ్రాయించి ఇచ్చిన క్రియ దస్తావేజు చెల్లదని కోరుచూ పై పిటీషను ఐ.పి. దాఖలు చేసినారు. సదరు ఐ.పి. **ది. 20-04-2023 సం॥రం తేదీకి వాయిదా అయి ఉన్నది.** సదరు మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ మీరందరూ గ్రామంలో ఉండి నోటసులు తీసుకొనచున్నందున వాయిదా తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీకు ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీ అందరికీ తెలియ చేయడమైనది.

వాయిదా తేదీ : 20-04-2023

చింతపల్లి అజయ్ కుమార్
అడ్వకేట్, విద్యుత్ నగర్, అమలాపురం.
అమలాపురం, 18-4-23. సెల్: 98498 64699